




జె. వేణిమాధవి
నేచురలిస్ట్

(గత సంచిక తరువాయి)

## శ్రీ కృష్ణాష్టమి - ఆగష్టు 22

*వసుదేవ సుతం దేవం కంసచానూర మర్దనం।*
*దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్॥*



| | | |
|---|---|---|
| సంస్కృత నామం | : | **'స్వర్ణభూషణ', 'నృపద్రుమ', 'క్రితమాల'** |
| శాస్త్రీయ నామం | : | కాస్సియా ఫిష్టుల |
| ప్రాంతీయ నామం | : | రేల చెట్టు |
| ఆంగ్ల నామం | : | గోల్డెన్ షవర్, ఇండియన్ లేబర్నం |
| మలయాళ నామం | : | కణికొన్న |

**విశేషం :** కేరళ రాష్ట్రంలో ఈ పవిత్రమైన రేల పువ్వులను శ్రీకృష్ణునికి ప్రత్యేకించి సమర్పిస్తారు. ఆయన ఈ పూల గుత్తులను నడుముకు ఆభరణంలా ధరించేవాడట. 'విషు' రోజున (మలయాళీల నూతన సంవత్సరము) తెల్లవారుఝామున లేచిన వెంటనే, మొట్టమొదట ఈ పువ్వులను దర్శించుకొనే ఆనవాయితీ అక్కడ చూడవచ్చు.

## మీ వృక్షం ఏది?

### 18. మూలా నక్షత్రం - ధూప చెట్టు

| | | |
|---|---|---|
| సంస్కృత నామం | : | **'సర్జ', 'ధూప'** |
| శాస్త్రీయ నామం | : | కేనేరియం |



ప్రాంతీయ నామం : నల్ల రోజనము

ఆంగ్ల నామం : బ్లాక్ డామర్

**ఔషధ గుణాలు :**

1) జ్వరము, దగ్గు, ఆస్తమాలను తగ్గిస్తుంది.
2) కీళ్ళనొప్పులు నిర్మూలిస్తుంది.
3) లైంగిక సంబంధ వ్యాధులను సమర్థవంతంగా తగ్గిస్తుంది.
4) కొన్నిరకాల నరాల రుగ్మతలను (ఫిట్స్ వంటివి) నయం చేస్తుంది.

**విశేష గుణాలు :**

1) దీని కాండము నుంచి వచ్చే రసాయనం మంచి సువాసన కలిగివుంటుంది.
2) ఇది భగవంతునికి అర్పించే సహజసిద్ధమైన 'ధూపం'.
3) ఈ సుగంధ ద్రవ్యాన్ని అగరబత్తి తయారీలో వాడతారు.

### 19. పూర్వాషాఢ నక్షత్రం - సీతా అశోకవృక్షం

| | | |
|---|---|---|
| సంస్కృత నామం | : | **'అశోక', 'వంజులద్రుమ', 'శోకనాశనః', 'దోషహారి'** |
| శాస్త్రీయ నామం | : | సరాకా ఇండికా |
| ప్రాంతీయ నామం | : | అశోకము, వంజులము |
| ఆంగ్ల నామం | : | అశోక |



**ఔషధ గుణాలు :**

1) ఇది స్త్రీలకి వరాల నిచ్చే తల్లి.
2) ఇది ఋతుక్రమముకు సంబంధించి అన్ని ఎగుడు దిగుడులను క్రమబద్ధీకరిస్తుంది.
3) మధుమేహము, అల్సర్లను తగ్గిస్తుంది.

**విశేష గుణాలు :**

1) శ్రీమద్రామాయణంలో మనం చూసే అశోకవృక్షం ఇదే. సీతమ్మ తల్లిని లంకలో ఉన్నంత కాలం, శోకం తగ్గించి సేదతీర్చుటలో తన వంతు సహాయం చేసింది. ఇక అశోకవనంలో ఈ వృక్షంతో పాటు నలభైరకాల పవిత్ర వృక్షాల వర్ణన మనకు 'సుందరకాండ' లో కనబడుతుంది. ఈ వృక్షాలన్నీ ఉన్న చోట శోకానికి తావేలేదు, అన్నీ జయాలే కలుగుతాయి అని దాని పేరే సూచిస్తోంది.
2) ఇంకా ఈ వృక్షం 'శివ పంచాయతన వనం' లో అమ్మవారికి ప్రతీకగా సూచింపబడింది.



మనం ఆచరించే కర్మలే మన భవిష్యత్తును నిర్ణయిస్తాయి.

ఊరూరా వనమంత

# కృష్ణాష్టమి - పుష్పాష్టకం



శ్రీకృష్ణ పరమాత్మ తన అవతారములో సంచరించిన రేపల్లె, యమునాతీరం, బృందావనం, గోవర్ధనగిరి, కాళింది మడుగు మొదలగు ప్రాంతాలను మనం చూస్తాము. వివిధ సందర్భాలలో పలురకాల దివ్యవృక్షాల వర్ణాన్ని కూడా మనం గమనించవచ్చు. కృష్ణాష్టమి సందర్భముగా కొన్నింటిని ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. ఈ చెట్లను కూడా ప్రతి కృష్ణమందిరంలో తప్పనిసరిగా నాటినప్పుడే ఆ జగద్గురువు మన మధ్య పరిపూర్ణముగా వెలసి ఉంటాడు.

## 'తులసి'



సంస్కృత నామం : **'తులసి'**
శాస్త్రీయ నామం : ఒసిమం సేంక్టం
ప్రాంతీయ నామం : కృష్ణ తులసీ
ఆంగ్ల నామం : హోలీ బాసిల్

## విష్ణు కాంతము



సంస్కృత నామం : **'విష్ణు క్రాంతి'**
శాస్త్రీయ నామం : ఇవోల్వులస్ అల్సినోయ్ డిస్
ప్రాంతీయ నామం : విష్ణు కాంతము
ఆంగ్ల నామం : ఇంగ్లీష్ స్పీడ్ వీల్

## కృష్ణ మేడి



సంస్కృత నామం : **'ఫైకస్ కృష్ణే'**
శాస్త్రీయ నామం : మాఖన్ కటోరీ
ప్రాంతీయ నామం : కృష్ణాస్ బట్టర్ కప్, కృష్ణ ఫిగ్
ఆంగ్ల నామం : కృష్ణుడి వెన్నముంత, కృష్ణ మేడి

## పారిజాతము



సంస్కృత నామం : **'పారిజాతం'**
శాస్త్రీయ నామం : నిక్ టాన్ తస్
ప్రాంతీయ నామం : పారిజాతము
ఆంగ్ల నామం : నైట్ జాస్మిన్



అవివేకి హృదయం అతని నోట్లో వుంటే, తెలివైనవాడి నోరు అతని హృదయంలో వుంటుంది.

## అతసి



సంస్కృత నామం : **'అతసి పుష్పం'**
శాస్త్రీయ నామం : లైనం ఉసిటటిస్సిమం
ప్రాంతీయ నామం : సీమ అవిశ
ఆంగ్ల నామం : లిన్ సీడ్, ఫ్లాక్స్

## మందార కోవిదార



సంస్కృత నామం : **'మందార కోవిదార'**
శాస్త్రీయ నామం : బాహినియా వేరిగేట
ప్రాంతీయ నామం : దేవ కాంచనము
ఆంగ్ల నామం : ఇండియన్ ఆర్కిడ్ ట్రీ

## కదంబము



సంస్కృత నామం : **'కదంబ'**
శాస్త్రీయ నామం : అన్తోసెఫాలస్ కదంబ
ప్రాంతీయ నామం : కదంబము

## ఉత్పల



సంస్కృత నామం : **'ఉత్పల', 'నీలిపద్మ'**
శాస్త్రీయ నామం : నింఫియా స్టేల్లేట
ప్రాంతీయ నామం : ఇందీవరము, నీటి కలువ
ఆంగ్ల నామం : ఇండియన్ బ్లూ వాటర్ లిల్లీ.

**ఈ దివ్యవృక్షాలు లేని దేవాలయాలు అసంపూర్ణం**

*సూచన : ఔషధ గుణాలు సూచనమాత్రంగా ప్రస్తావించడం జరిగింది. వైద్యుని సంప్రదించిన పిదపనే వాటిని ఉపయోగించ మనవి.*



శ్రీ రాఘవేంద్రతీర్థులు కుంభకోణమునందున్న సమయంలో శిష్యులకు పాఠములు చెబుతున్నారు. హఠాత్తుగా పాఠం చెప్పడం ఆపి, ఆకాశం వైపు తదేకంగా చూడసాగారు. శిష్యులు కూడా గురువుగారి వలె ఆకాశంవైపు చూడసాగారు. ఆకాశమార్గమున అప్పుడొక విమానం పోతోంది. అందులో కూర్చుని ఉన్న మహాత్ముడొకరు తన చేయి ఎత్తి రెండువేళ్ళు రాఘవేంద్రులకు చూపెను. మొత్తం ఇలా మూడుసార్లు రెండువ్రేళ్ళు చూపి వెళ్ళిపోయెను. దాని అర్థం ఏమిటని శిష్యులడుగగా, "ఆ వచ్చిన మహాత్ముడు కృష్ణ ద్వైపాయనుడనీ, తన జీవితకాలం ఇంకా రెండు సంవత్సరాల రెండు నెలల రెండు రోజులు మాత్రమే ఉందని సూచించారు"ని స్వామివారు వివరించారు.



సాధించినదాని కంటే, సాధించవలసిన కోరికలు, ఆశయాలే జీవితాన్ని నడుపుతాయి.